# కొమ్ము దాసరులు

"కొమ్ము దాసరులు" అనగా వీరు దాసర కులస్థులు. నుదిటిపై నామాలుపెట్టి చిన్న పంచె కట్టి బనీనుమాత్రం ధరించి భిక్షవేసుకునే జోలి భుజానికి కట్టుకొని చేతిలో పెద్దకొమ్ముపట్టుకొని తన కొడుకునిగాని, తన తమ్ముడిని గాని వెంటపెట్టుకొని ఇంటిముందు వున్న చెట్టు ఎక్కి అందరికీ సొంత బంధువువలే అప్పా (అక్కా) అని, మగవారిని బాయ్యా (బావా) అని పిలుస్తూ బావగారికి బట్టలుపెడతాను అనిఅంటూ - అక్కయ్యలకు చీరలుపెడతానంట చెపుతాడు. తనకుమాత్రం అన్నం పెట్టండి, బియ్యం పెట్టండి, బిక్షవేయండి అని అంటూంటాడు. మీరుకనుక చారు వెయ్యకపోతే ఆ చారుదాకలో పడతానంటాడు. అన్నం పెట్టకపోతే ఆ అన్నం కుండలో పడతానంటాడు. అందరినీ సరదాగా నవ్విస్తూ తన పొట్టపోసుకుంటాడు. ఈ విధంగా జీవనోపాధి చేస్తుంటాయి. వీరి కథ ఈ క్రిందివిధంగా సాగుతుంది.

అప్పోలప్ప! వచ్చేసానప్ప

నీ తమ్ముణ్ణప్ప

బావయ్యా నీవు బాదపడకు బాయా

బట్టలు పెడతా బాయా

అక్కకి చీర సారెలు పెడతాను.

ఈ విధంగా కొమ్ముదాసరుల కథనడుస్తూ ఉంటుంది.

వీరు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరిజిల్లాలోని కొమ్ముదాసర కులస్థులు. వీరు నిరక్షరాస్యులు. సంచారం జీవనం సాగించేవారు. ఊరు చివర గుడిసెలు వేసుకొని గ్రామ గ్రామాలు తిరుగుతూ భిక్షాటనపై బ్రతుకుతుంటారు